మాట్లాడుతున్న మాజీ ఎమ్మెల్సీ రాములు నాయక్

గిరిజనుల సంస్కృతిని కాపాడుకోవాలి

మహబూబాబాద్ రూరల్, మార్చి 23 : గిరిజనుల సంస్కృతీ సంప్రదాయాలను కాపాడుకోవాలని మాజీ ఎమ్మెల్సీ, ఆల్ ఇండియా బంజార సేవా సంఘ రాష్ట్ర అధ్యక్షుడు సబావత్ రాములు నాయక్ అన్నారు. ఆదివారం మండల శివారు అనంతారం సేవాలాల్ గుడి ప్రాంగణంలో సంఘ ఆత్మీయ సమ్మేళన కార్యక్రమం మాజీ ఎమ్మెల్యే బానోత్ శంకర్ నాయక్ ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సందర్భంగా రాములు నాయక్ మాట్లాడుతూ తండాల్లో, గూడాల్లో గ్రూప్‌లుగా విడిపోకుండా బంజరాలు అందరూ కలిసి మెలిసి ఉండాలన్నారు. ఏ సమస్య వచ్చినా కలిసి పరిష్కరించుకోవాలన్నారు. రాజ్యాంగం ఇచ్చిన హక్కులను సద్వినియోగం చేసుకుంటూ సామాజిక, ఆర్థిక, రాజకీయ రంగాల్లో రాణించాలని సూచించారు. మాజీ ఎమ్మెల్యే శంకర్ నాయక్ మాట్లాడుతూ బంజారాలు అందరూ కలిసి ఉంటేనే తండాలు అభివృద్ధి చెందుతాయన్నారు. పదేళ్లలో తండాలు ఎంతో అభివృద్ధి చెందాయన్నారు. ఇప్పుడు అధికారంలో ఉన్న ప్రభుత్వం అభివృద్ధికి నిధులు కేటాయించడం లేదన్నారు. తండాల్లో ఒక్క రోడ్డుకు కూడా మరమ్మతు చేయలేదన్నారు. పార్టీలతీతంగా బంజరాలు ఐక్యంగా ఉండాలన్నారు. కార్యక్రమంలో నాయకులు కిషన్ నాయక్, బాలు నాయక్, రామచంద్రు నాయక్, సురేశ్, వీరన్న, సీతారాం, నరేశ్, ప్రభాకర్ పాల్గొన్నారు.

రవీందర్‌రావును సన్మానిస్తున్న మున్సిపల్ మాజీ చైర్మన్ రామ్మోహన్‌రెడ్డి

ఎమ్మెల్సీ రవీందర్ రావుకు ఘనంగా సన్మానం

మహబూబాబాద్ రూరల్, మార్చి 23 : ఆఫ్రికా పర్యటన ముగించుకుని ఎమ్మెల్సీ తక్కళ్లపల్లి రవీందర్‌రావు ఆదివారం తిరిగి మానుకోటకు వచ్చారు. ఈ సందర్భంగా బీఆర్ఎస్ నాయకులు ఆయనకు ఘనస్వాగతం పలికి, శాలువాతో సత్కరించారు. మున్సిపల్ మాజీ చైర్మన్ పాల్వాయి రామ్మోహన్‌రెడ్డి, మాజీ వైస్ చైర్మన్ మార్నేని వెంకన్న, ఎడ్ల వేణుమాదవ్, మంగళంపల్లి కన్న, రవి కుమార్, మార్నేని రఘు పాల్గొన్నారు.

భగత్‌సింగ్‌ను యువత ఆదర్శంగా తీసుకోవాలి

కురవి/కేసముద్రం/దంతాలపల్లి, మార్చి 23 : దేశం కోసం ప్రాణత్యాగం చేసిన భగత్ సింగ్‌ను యువత ఆదర్శంగా తీసుకోవాలని సీపీఐ జిల్లా సహాయ కార్యదర్శి నల్లు సుధాకర్‌రెడ్డి అన్నారు. కురవిలోని పార్టీ కార్యాలయంలో భగత్‌సింగ్, రాజ్‌గురు, సుఖ్‌దేవ్‌ల 94వ వర్ధంతిని ఆదివారం నిర్వహించారు. ఈ సందర్భంగా వారి చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. మండల కార్యదర్శి కరణం రాజన్న తదితరులు పాల్గొన్నారు. అలాగే, సీపీఎం ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రమంలో పార్టీ సీనియర్ నాయకుడు ఆమెడ నాగయ్య, నాయకులు పాల్గొన్నారు. కాగా, కేసముద్రంలోని సీపీఎం, ఎంసీపీఐయూ, ఏఐసీటీయూ, పీవైఎల్ ఆధ్వర్యంలో భగత్ సింగ్ వర్ధంతి నిర్వహించారు. దంతాలపల్లి మండలం పెద్దముప్పారంలో భగత్‌సింగ్ వర్ధంతి వారోత్సవాల పోస్టర్‌ను పీడీఎస్‌యూ, పీవైఎల్ నాయకులు ఆవిష్కరించారు.

మీటర్ రీడింగ్ కార్మికుల సమస్యలు పరిష్కరించాలి

మహబూబాబాద్ రూరల్, మార్చి 23 : విద్యుత్ మీటర్ రీడింగ్ కార్మికుల సమస్యలను వెంటనే పరిష్కరించాలని ఆ యూనియన్ జిల్లా అధ్యక్షుడు ఎస్‌కే ఆదిల్‌షా కోరారు. ఈ మేరకు ఆదివారం పట్టణంలో ఎమ్మెల్యే డాక్టర్ మురళీ నాయక్‌ను కలిసి వినతిపత్రం అందజేశారు. విద్యుత్ సంస్థలో 25 ఏళ్లుగా పని చేస్తూ చాలీచాలని వేతనాలతో ఇబ్బంది పడుతున్నామని, సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి పరిష్కరించాలని కోరారు. కార్యక్రమంలో రవి, గోపీ పాల్గొన్నారు.

నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్

గేటెడ్ కమ్యూనిటీ ఇండిపెండెంట్ హౌసెస్

★ గోపాలపురం (HNK), 0% వడ్డీతో సులభ వాయిదాలతో సొంత ఇంటి కలను సాకారం చేసుకోండి. KUDA Approved గేటెడ్ కమ్యూనిటీ ఇండిపెండెంట్ హౌసెస్ (2BHK) సెల్: 6305185315.
NTW-332483

EAPCET NEET
ONLINE CRASH COURSE
30 days @ Rs 8888/-
TEST SERIES
5 Grand Tests @ 888/-
50% Discount Today
Call: 8645 322 633
Jatadhara Ed Tech

WANTED
★ త్రివేణి హోంకేర్, హైదరాబాద్ నందు వృద్ధులను, పేషెంట్స్‌ను చూసుకొనుటకు వర్కర్స్, నర్సులు కావలెను. ఉచిత వసతి, భోజనం. జీతం: 18K. Ph: 9160900024 / 9640400073.
NT-330667-All

WANTED
jobs Apply Now!
★ WANTED Telecallers in Education Sector. Salary 10,000/- Full time & part time 5,000/- Incentives are 10,000/- per Admission Cont:9908432153 & 7288826032.
NTW-6572

గమనిక
క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించు కోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధం లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

అతి తక్కువ ఖర్చు అత్యధిక ప్రచారం

నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్
4 లైన్ల బ్లాక్ అండ్ వైట్ ప్రకటన కేవలం 200/- మాత్రమే
4 లైన్ల బ్లాక్ అండ్ వైట్ 4 ప్రకటనలకు కేవలం 600/- మాత్రమే
ప్రతి అదనపు లైన్‌కు 50/- మాత్రమే
ప్రకటనల విభాగం : 9182777552
HANAMKONDA 9182777563 9182777961
WARANAGAL 9182777556
JAYASHANKAR BHUPALPALLY - 9182777135
MULUGU - 9182777135
MAHABUBABAD - 9182777557
JANGAON - 9182777565

నాణ్యత నవ్వుల పాలు!

- నాసిరకంగా కోటగడ్డ, బయ్యారం రహదారి నిర్మాణం
- మంత్రి సీతక్క ప్రారంభించిన నాలుగు రోజులకే లేస్తున్న పెచ్చులు
- విద్యుత్ స్తంభాలు తొలగించకుండానే రోడ్డు నిర్మాణం

కోటగడ్డలో రోడ్డు మధ్యలో ఉన్న విద్యుత్ స్తంభం

నాలుగు రోజులకే పెచ్చులు లేచిన బయ్యారం-కోటగడ్డ బీటీ రోడ్డు

బయ్యారం మార్చి 23 : నాణ్యత లేని రహదారి నిర్మాణం నవ్వుల పాలుగా మారింది. మండలకేంద్రం నుంచి కోటగడ్డ వరకు రూ.4.72 కోట్ల ఆర్‌అండ్‌బీ నిధులతో ఇటీవల బీటీ రోడ్డును నిర్మించారు. నాలుగు రోజుల క్రితం మంత్రి సీతక్క ఈ రహదారిని ప్రారంభించారు. అయితే, కాంట్రాక్టర్ నాణ్యత పాటించక పోవడం రోడ్డుపై అక్కడక్కడా పెచ్చులు లేస్తుండగా, మరికొన్ని చోట్ల గుంతలు పడుతున్నాయి. రహదారికి ఇరు వైపులా మట్టి సరిగ్గా పోయక పోవడంతో వాహనదారులు కూడా ఇబ్బందులు పడుతున్నారు. రోడ్డు నిర్మాణ సమయంలో అధికారుల పర్యవేక్షణ లేకపోవడంతోనే ఇలా జరిగిందని ప్రజలు విమర్శిస్తున్నారు. అంతేకాకుండా నాసిరకంగా నిర్మించిన ఈ రహదారికి మంత్రి ప్రారంభించారని కొందరు ఎద్దేవా చేస్తున్నారు. ఇదిలా ఉండగా రహదారి విస్తరణ సమయంలో కోటగడ్డ గ్రామంలో అడ్డుగా ఉన్న విద్యుత్ స్తంభాలను తొలగించకుండా అలాగే, రోడ్డు వేశారు. దీంతో స్తంభాలు రోడ్డు మధ్యలో ఉండడంతో వాహనదారులు ఇబ్బందులు పడుతున్నారు. రాత్రి సమయంలో గమనించకుండా స్తంభాలను ఢీకొని ప్రమాదాలు జరిగే అవకాశం ఉందని గ్రామస్తులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. రోడ్డు మధ్యలో స్తంబాలను తొలగించాలని ఆర్‌అండ్‌బీ శాఖకు ట్రాన్స్‌కో అధికారులు ఆరు నెలల క్రితమే నోటీసులు కూడా అందించారు. అయినా, విద్యుత్ స్తంభాలు తొలగించకపోవడంతో గ్రామస్తులు ఇబ్బందులు పడుతున్నారు. ఇప్పటికైనా అధికారులు స్పందించి, రహదారి మధ్యలో ఉన్న స్తంభాలను తొలగించాలని స్థానికులు, వాహనదారులు కోరుతున్నారు.

చిన్నముప్పారం స్కూల్‌లో చోరీ

ఇనుగుర్తి, మార్చి 23 : మండలంలోని చిన్నముప్పారం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో శనివారం రాత్రి చోరీ జరిగింది. గుర్తుతెలియని దొంగలు స్టోర్ రూమ్ తాళం పగులగొట్టినట్లు హెచ్ఎం రవీందర్ తెలిపారు. 1.5క్వింటాల బియ్యం బయట పారబోసి, ఒక సౌండ్ బాక్స్, ఆంప్లిఫైర్, మాత్ దొంగలించినట్లు పేర్కొన్నారు. ఈ మేరకు నెల్లికుదురు ఎస్సై రమేశ్‌బాబుకు ఫిర్యాదు చేసినట్లు హెచ్ఎం వివరించారు.

'తప్పుడు కేసులు పెట్టడం సరికాదు'

మహబూబాబాద్ రూరల్, మార్చి 23 : భూమి విషయంలో శనిగపురం శివారు వీరారం తండాకు చెందిన భూక్యా శ్రీను తమపై తప్పుడు కేసులు పెట్టడం సరికాదని పట్టణానికి చెందిన డాక్టర్ ప్రమోద్‌రెడ్డి, వీరన్న, పూర్ణచందర్ రెడ్డి ఆదివారం ప్రకటనలో పేర్కొన్నారు. 15 ఏళ్ల క్రితం 275, 278, 279 సర్వే నెంబర్లలో తాము భూమి కొనుగోలు చేశామని, ఇప్పుడు ఆ భూమి తమదేనని కొందరు ఘర్షణ పడుతూ కేసులు పెడుతున్నారని తెలిపారు. గతంలో అనేకసార్లు రెవెన్యూ అధికారులతో సర్వే చేయిస్తే వారికి భూమి లేదని తేలిందని, అయినా ఘర్షణ పడుతున్నారని, వారిపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని కోరారు.

వీవోఏ రాష్ట్ర అధ్యక్షురాలిగా మారెపెల్లి మాధవి

మరిపెడ, మార్చి 23 : తెలంగాణ ఐకేపీ వీవోఏ ఉద్యోగుల సంఘం రాష్ట్ర అధ్యక్షురాలిగా మారెపెల్లి మాధవి రెండోసారి ఎన్నికయ్యారు. శనివారం హైదరాబాద్‌లోని తెలంగాణ భవన్‌లో నిర్వహించిన రాష్ట్ర ఎన్నికల్లో ఆమె ఎన్నికకాగా, ఆదివారం మరిపెడ వీవోఏల మండల కమిటీ అధ్యక్షులు రాంపెల్లి వెంకన్న, కొండూరు వెంకన్న, పాచ్చిపాల మౌనిక, వసం పద్మ, జరుపుల శాంతి, సువర్ణ, గీతాదేవి, అలెటి ఉపేందర్, కరుణామయుడు శుభాకాంక్షలు తెలిపారు.

స్నేహితుడి కుటుంబానికి ఆర్థికసాయం

గూడూరు, మార్చి 23 : పేదరికంలో ఉన్న స్నేహితుడి కుటుంబానికి మిత్రులు అండగా నిలిచి ఆర్థికసాయం అందజేశారు. మండలంలోని బ్రాహ్మణపల్లికి చెందిన మేర్గు రాజు అనారోగ్యంతో ఇటీవల మృతిచెందగా బాధిత కుటుంబానికి రాజు పదో తరగతి మిత్రులు కలిసి ఆదివారం రూ.62వేలు అందజేశారు. కార్యక్రమంలో మేర్గు శరత్, సమ్మెట చాణక్య, బుర్రి గణేశ్, వాంకుడోత్ చాప్నా, లావుడ్య సురేశ్ పాల్గొన్నారు.

ఉచిత కంటి వైద్య శిబిరం

దంతాలపల్లి, మార్చి 23 : మండల కేంద్రంలోని జడ్పీహెచ్ఎస్‌లో ప్రగతి సేవా సమితి ఆధ్వర్యంలో ఆదివారం ఉచిత కంటి వైద్య శిబిరం నిర్వహించారు. హైదరాబాద్‌కు చెందిన శంకర కంటి దవాఖాన డాక్టర్లు ప్రజలకు కంటి వైద్య పరీక్షలు చేశారు. 110 మందిని పరీక్షించి, 35 మందికి ఆపరేషన్ అవసరం ఉన్నట్లు గుర్తించారు. కార్యక్రమంలో రామ్మూర్తి, పరశురాములు, వెంకన్న, ఉమేశ్, సోమశేఖర్, శ్యామల, జెరుప్, అంకితరెడ్డి, హరిప్రిత్‌కౌర్, యన్విత్‌కౌర్ పాల్గొన్నారు

ఫతేపురంలో పొలంబాట కార్యక్రమంలో పాల్గొన్న విద్యుత్ అధికారులు, రైతులు

విద్యుత్ సమస్యల పరిష్కారానికి చర్యలు

తొర్రూరు, మార్చి 23 : మండలంలో విద్యుత్ సమస్యలను పరిష్కరించేందుకు చర్యలు చేపట్టినట్లు డీఈ మధుసూదన్ తెలిపారు. ఆదివారం మండలంలోని ఫత్తేపురంలో విద్యుత్ శాఖ ఆధ్వర్యంలో నిర్వహించిన పొలం బాట కార్యక్రమంలో ఆయన పాల్గొని మాట్లాడారు. రైతులు అక్రమ కనెక్షన్లు తీసుకోకుండా విద్యుత్ సమస్యలను వెంటనే అధికారుల దృష్టికి తీసుకురావాలన్నారు. తప్పనిసరిగా కెపాసిటర్లను వినియోగించాలని సూచించారు. పోలేపల్లిలో నిర్మించనున్న సబ్‌స్టేషన్ ప్రారంభమైతే గ్రామంలో విద్యుత్ సమస్యలు పూర్తిగా పరిష్కారమవుతాయన్నారు. వ్యవసాయం కోసం 11 కేవీ లైన్లలో మూడు లైన్ కెపాసిటర్ బ్యాంకులు, నాలుగు 33 కేవీ ఇంటర్ లింకింగ్ లైన్లు ఏర్పాటు చేయనున్నట్లు తెలిపారు.

బాధితులకు మెరుగైన వైద్యం అందించాలి

- కేసీఆర్ పాలనలోనే దవాఖానలకు నిధులు
- మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావు
- రోడ్డు ప్రమాద బాధితులకు పరామర్శ

మహబూబాబాద్ రూరల్ : దవాఖానలో బాధితులను పరామర్శిస్తున్న ఎర్రబెల్లి దయాకర్‌రావు

మహబూబాబాద్ రూరల్/తొర్రూరు, మార్చి 23 : రోడ్డు ప్రమాదంలో గాయపడి ప్రభుత్వ ఏరియా దవాఖానలో చికిత్సపొందుతున్న వారికి మెరుగైన వైద్యం అందించాలని మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావు అన్నారు. రెండు రోజుల క్రితం నర్సింహులపేట మండల శివారు పెద్ద నాగారం వద్ద మిర్చి కూలీలు ఆటోలో వెళుతుండగా లారీ ఢీకొట్టడంతో ఒకరు మృతిచెందగా పలువురు గాయాలతో దవాఖానలో చికిత్స పొందుతున్నారు. వారిని ఎర్రబెల్లి దయాకర్‌రావు పరామర్శించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ చర్లపాలెం, ఫతేపురం గ్రామాలకు చెందిన నిరుపేద కుటుంబాలకు చెందిన 18 మంది ఒకే ఆటోలో వెళుతుండగా లారీ ఢీకొట్టినట్లు తెలిపారు. ఒకరు మృతి చెందగా మరొకరు ఐసీయూలో సీరియస్‌గా ఉన్నట్లు తెలిపారు. మిగతా వారి ఆరోగ్యం నిలకడగా ఉందని వైద్యులు చెప్పారన్నారు. గత బీఆర్ఎస్ ప్రభుత్వం హయంలో ప్రభుత్వ దవాఖానలను అప్‌గ్రేడ్ చేసి అనేక నిధులు కేటాయించినట్లు తెలిపారు. ఆ సౌకర్యాలే ఇప్పుడు రోగులకు ఎంతో ఉపయోగపడుతున్నాయన్నారు. అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ పార్టీ ఇంతవరకు దవాఖానలకు నిధులు మంజూరు చేయలేదన్నారు. ప్రభుత్వం వెంటనే రోడ్డు ప్రమాదంలో మృతి చెందిన మహిళ కుటుంబానికి రూ.పది లక్షల ఎక్స్‌గ్రేషియా అందించాలని, వైద్యం పొందుతున్న వారికి రూ.ఐదు లక్షల చొప్పున కేటాయించాలని డిమాండ్ చేశారు. పోలీసులు వెంటనే ఆటోను ఢీకొట్టిన లారీని దొరకబట్టి బాధితులకు న్యాయం చేయాలన్నారు. ప్రమాదంలో తీవ్ర గాయాలైన యాకమ్మ, సైదమ్మ, ప్రణయ్, ఉప్పలమ్మ, సుమలత, సోమమ్మకు ఆర్థిక సాయం అందజేశారు. ఆయన వెంట మాజీ ఎమ్మెల్యే బానోత్ శంకర్ నాయక్, మున్సిపల్ మాజీ చైర్మన్ రామ్మోహన్‌రెడ్డి , మార్నేని వెంకన్న, రఘు, కిషన్ నాయక్, బాలు, సురేశ్ ఉన్నారు. కాగా, మిర్చి కూలీల వాహనం అదుపుతప్పి బోల్తా పడిన ఘటనలో తొర్రూరు మండలం చర్లపాలెం గ్రామానికి చెందిన అరుణ మృతి చెందగా ఆమె కుటుంబాన్ని కూడా ఎర్రబెల్లి దయాకర్‌రావు పరామర్శించారు. అలాగే, వెలికట్టే గ్రామానికి చెందిన సీనియర్ నాయకులు బంధు రామస్వామి, మాటేడు గ్రామానికి చెందిన కార్యకర్త గారే ఆనంద్ ఇటీవల మృతిచెందగా బాధిత కుటుంబాలను కూడా పరామర్శించారు. కార్యక్రమంలో సీనియర్ నాయకులు పొనుగంటి సోమేశ్వరరావు, మాజీ జడ్పీటీసీ మంగళంపల్లి శ్రీనివాస్, పార్టీ తొర్రూరు మండల అధ్యక్షుడు పసుమర్తి సీతారాములు, మాజీ ఎంపీపీ తూర్పాటి అంజయ్య, పట్టణ అధ్యక్షుడు బిందు శ్రీనివాస్, శ్రీనివాస్, పార్టీ పట్టణ వర్కింగ్ ప్రెసిడెంట్ ఏ ప్రదీప్‌రెడ్డి, పార్టీ కార్యదర్శి కుర్ర శ్రీనివాస్, మాజీ కౌన్సిలర్లు నాయకులు ఎన్నమనేని శ్రీనివాసరావు, మనిరాజు, తూర్పాటి రవి, శంకర్, జైసింగ్, ఎస్కే అంకూస్, కాలునాయక్, రాయేశెట్టి వెంకన్న, జాటోత్ స్వామి, భాస్కర్, సోమలింగం, డిష్ శ్రీనివాస్, ఎల్లుకొండ రమేశ్ పాల్గొన్నారు.

ఎన్నికైన నూతన కార్యవర్గం

వెయిట్ లిఫ్టింగ్ అసోసియేషన్ జిల్లా కార్యవర్గం ఎన్నిక

డోర్నకల్, మార్చి 23 : మహబూబాబాద్ జిల్లా వెయిట్ లిఫ్టింగ్ అసోసియేషన్ నూతన కార్యవర్గాన్ని ఆదివారం జైన్ భవన్‌లో ఎన్నుకున్నారు. జిల్లా అధ్యక్షుడిగా మండలోజు సుధాకర్, జనరల్ సెక్రటరీగా కొత్త రాంబాబు, వైస్ ప్రెసిడెంట్లుగా కొత్త కుమార్, మండలోజు దీప్తి, జాయింట్ సెక్రటరీలుగా బుట్టె అశోక్ కుమార్, పరాల నాగమణి, ట్రెజరర్‌గా వీ లక్ష్మణ్, ఈసీ మెంబర్స్‌గా సురేశ్, వెంకటేశ్వర్లు, లవణ్ కుమార్, వాసుదేవ నాయుడు, ఉపేందర్, రమేశ్, అనిల్, ప్రియాంక, రేణుక, అరుణ్ కుమార్, ప్రవీణ్ ఎన్నికయ్యారు.

పాలాభిషేకం చేస్తున్న ఎమ్మార్పీఎస్ నాయకులు

మంద కృష్ణ చిత్ర పటానికి పాలాభిషేకం

డోర్నకల్, మార్చి 23 : ఎస్సీ వర్గీకరణ బిల్లుకు శాసన సభలో ఆమోదం తెలుపడంతో ఆదివారం డోర్నకల్ గాంధీ సెంటర్ వద్ద మంద కృష్ణ మాదిగ చిత్ర పటానికి ఎమ్మార్పీఎస్ నాయకులు పాలాభిషేకం చేశారు. కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షుడు మాతంగి అనిల్, గాజుల వేణు, బోరగళ్ల శరత్ బాబు, కందుల మధు, వెంకటేశ్వర్లు, స్వామి, గిన్నారపు మురళి పాల్గొన్నారు.

గిరిజనుల అభివృద్ధిపై కాంగ్రెస్ చిన్నచూపు

బయ్యారం, మార్చి 23 : గిరిజనుల అభివృద్ధిపై రాష్ట్రంలోని కాంగ్రెస్ సర్కారు చిన్నచూపు చూస్తున్నదని ఎల్‌హెచ్‌పీఎస్ జిల్లా అధ్యక్షుడు రమేశ్ నాయక్, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి వాసునాయక్ అన్నారు. గిరిజనుల హక్కుల సాధనకై ఈ నెల 29న మానుకోటలో నిర్వహించనున్న కార్యక్రమాన్ని జయప్రదం కోరుతూ మండల అధ్యక్షుడు బాదావత్ నరేశ్ ఆధ్వర్యంలో ఆదివారం కరపత్రాలు ఆవిష్కరించారు. కార్యక్రమంలో సాల్కి, సరోజ, జ్యోతి, బుజ్జి, చిన్ని, సుఖి, అంజలి, సుశీల, నీల పాల్గొన్నారు.

రైతులకు అవగాహన కల్పిస్తున్న విద్యార్థులు

పంట మార్పిడి చేపట్టాలి

కేసముద్రం, మార్చి 23 : రైతులు పంట మార్పిడి విధానాన్ని అవలంబించి అధిక దిగుబడులు సాధించాలని జయశంకర్ వ్యవసాయ విశ్వవిద్యాలయం విద్యార్థులు సూచించారు. మండలంలోని అమీనాపురంలో రైతులకు పంటల సాగు, కత్తెర పురుగు, ఉల్లికోడు పురుగుల నివారణపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ నూతన యాజమాన్య పద్ధతులు పాటించాలని సూచించారు. కార్యక్రమంలో విద్యార్థులు రిబికా, రోహిణి, సిరి, శ్రీయ, ఉష, రైతులు ఆరిద్రపు శ్రీనివాస్, గిపెల్లి రవికుమార్, అంబటి నాగమల్లు, పింగిరెడ్డి సుధాకర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

గ్రామాల్లో జోరుగా ఇసుక అక్రమ రవాణా

- పట్టించుకోని అధికారులు..
- పోచారంలో ఓ అధికారి చేతివాటం?

పెద్దవంగర, మార్చి 23 : గ్రామాల్లో అక్రమ ఇసుక రవాణా జోరుగా కొనసాగుతోంది. కొందరు అధికారుల చేతివాటంతో అడ్డూఅదుపు లేకుండా పోతోంది. జనగామ జిల్లా దేవరుప్పుల మండలంతోపాటు సూర్యాపేట జిల్లాలోని గొట్టిపర్తి, మామిడాల, తుంగతుర్తి, తిరుమలగిరి మండల పరిధిలోని బొమ్మకల్లు, వడ్డెకొత్తపల్లి, పోచారం, కొరిపెల్లి గ్రామాల నుంచి మండల కేంద్రంలోని ఇతర గ్రామాలకు ఇసుకను తరలిస్తున్నారు. ట్రాక్టర్ ఇసుక ధర రూ.3500 ఉంటే అధికారుల చేతివాటంతో ట్రాక్టర్ల యజమానులు ట్రిప్పుకు రూ.5వేల నుంచి రూ.7వేలకు విక్రయిస్తున్నారు. అధికారుల పట్టింపు లేకపోవడంతో రాత్రి, ఉదయం సమయాల్లో జోరుగా ఇసుక వ్యాపారం కొనసాగుతోంది. ఇసుక మాఫియాతో సామాన్య వినియోగదారుడిపై భారం పడుతోంది.

పోచారంలో దాడి చేసి మరీ చేతివాటం?

పోచారంలో రాత్రి వేళ ఇసుక దందాదారుల వద్దకు ఇద్దరు అధికారులు వెళ్లగా ఒక అధికారి చేతివాటం ప్రదర్శించినట్లు తెలిసింది. ఒక వ్యక్తిపై దాడి చేసి మరీ డబ్బులు వసూలు చేసినట్లు సమాచారం. అలాగే, అతడిని అదుపులోకి తీసుకొని కాగితం రాయించి పంపించినట్లు తెలిసింది. అలాగే, ఓ పెట్రోల్ బంక్‌లో అధికారి డిజిల్ ఖర్చుల కోసం దందా దారుల నుంచి సొమ్ము ఆశించినట్లు స్థానికులు చెప్పడంతో విషయంలో ఆలస్యంగా వెలుగులోకి వచ్చింది.

ట్రాక్టర్ల మోతతో ప్రజల ఇబ్బందులు

పాలేరు(బయ్యన్న) వాగు శివారు గ్రామాల్లో ఇసుక దందా జోరుగా జరుగుతోంది. రాత్రి అయితే చాలు ట్రాక్టర్ల మోతతో స్థానిక ప్రజలు ఇబ్బందులు పడుతున్నారు. గ్రామంలోని కొంత మంది నాయకులు అధికారులతో కుమ్మక్కై ట్రాక్టర్ల ద్వారా యథేచ్ఛగా ఇసుక రావాణా చేస్తున్నారని ఆరోపణలు ఉన్నాయి. కొంత మంది మధ్య వర్తులుగా వ్యవహరిస్తూ ట్రాక్టర్‌కు కొంత వసూలు చేస్తున్నారనే గుసగుసలు వినిపిస్తున్నాయి. అయినా అధికారులు అంటిముట్టనట్లు వ్యవహరిస్తున్నారని స్థానికులు ఆరోపిస్తున్నారు.

కాసేపు ఆగి ఉంటే బతికేవారేమో..!

- సూర్యాపేట రోడ్డు ప్రమాదంలో ముగ్గురు మృతి
- కారులో నుజ్జునుజ్జయిన భార్యాభర్తలు, కూతురి దేహాలు
- కుమారుడు సహా మరికొందరికీ తీవ్ర గాయాలు
- స్వస్థలం తొర్రూరు మండలం కంఠాయపాలెంలో తీవ్ర విషాదం

రవీందర్ కుటుంబం(ఫైల్)

తొర్రూరు, మార్చి 23 : శుభకార్యానికి వెళ్లిన ఓ కుటుంబం తిరుగులేని లోకాలకు వెళ్లిపోవడంతో కంఠాయపాలెం గ్రామంలో విషాదఛాయలు అలముకున్నాయి. ఆదివారం సాయంత్రం సూర్యాపేట జిల్లా బీబీగూడెం వద్ద జరిగిన ఘోర రోడ్డు ప్రమాదంలో కంఠాయపాలెం గ్రామానికి చెందిన గడ్డం రవీందర్(34), ఆయన భార్య రేణుక(28), కుమార్తె రితిక(8) ముగ్గురు అక్కడికక్కడే మృతిచెందారు. కుమారుడు రిషికృష్ణ పరిస్థితి విషమంగా ఉంది. రవీందర్ చిన్నతంలోనే తండ్రి కృష్ణ మృతిచెందగా తల్లి లక్ష్మితో కలిసి అమ్మమ్మ ఊరైన కంఠాయపాలెం వచ్చి స్థిరపడ్డారు. ఆటో నడుపుకుంటూ కుటుంబాన్ని పోషించుకున్నాడు. ప్రస్తుతం హైదరాబాద్‌లో కారు నడుపుకుంటూ అక్కడే కుటుంబంతో ఉంటున్నాడు. తల్లి లక్ష్మి ఒంటరిగా ఊరిలో ఉంటోంది. ఆదివారం రవీందర్ ఆత్మకూరు మండలం కోటపహాడ్‌లోని తన భార్య మేనమామ ఇంట్లో జరిగిన ఉప్పలమ్మ పండుగకు హాజరై తిరిగి మధ్యాహ్నం కారులో హైదరాబాద్‌కు బయలు దేరాడు. అలాగే, కారులో నల్లగొండ జిల్లా నకిరేకల్‌లో ఉంటున్న అతడి బావమరిది గంధం మధు, అతడి కూతురు గంధం సాన్విక, గంధం గగన్‌చంద్, గంధం మల్లికార్జున్‌తోపాటు రవీందర్ మరదలు కడారి పుష్ప, ఇద్దరు కుమారులు కడారి జస్విన్, కడారి హర్షిత్‌ను మార్గ మధ్యలో దింపి వెళ్లాలనుకున్నాడు. ఈ క్రమంలో చివ్వెంల బీబీగూడెం వద్ద ఆర్టీసీ బస్సు ముందు వెళ్తున్న లారీని ఓవర్ టేక్ చేసే క్రమంలో ఎదురుగా వస్తున్న వీరి కారును ఢీకొట్టింది. ఈ ఘటనలో ముగ్గురు అక్కడికక్కడే మృతి చెందగా, మరో ఎనిమిది మందికి గాయాలయ్యాయి. రవీందర్ కుమారుడు రిషికృష్ణతోపాటు మరో ఇద్దరు చిన్నారులు జస్విన్, హర్షిత్ పరిస్థితి విషమంగా ఉంది. కాగా, కోటపహాడ్‌లో పండుగకు వచ్చిన బంధువులు అక్కడే ఉండగా వచ్చివెళ్తున్న రవీందర్‌ను కాసేపు ఉండి వెళ్లండి అని, ఎండ తగ్గిన తర్వాత వెళ్లండని అం దరూ చెప్పారు.. కానీ వినలేదు.. తమ మాటలు విని ఉంటే ఇంతటి ఘోరం జరిగి ఉండేది కాదని బంధు మిత్రులు సూర్యాపేట జనరల్ దవాఖాన వద్ద రోదిస్తున్న తీరును అందరినీ కంట తడి పెట్టించింది. ఈ ఘటనతో కంఠాయపాలెం గ్రామంలో విషాదం అలముకుంది.

నర్సింహులపేటలో అరెస్టయిన ఆశ వర్కర్లు

ఆశ వర్కర్ల ముందస్తు అరెస్టు

నర్సింహులపేట, మార్చి 23 : రాష్ట్ర ప్రభుత్వం ఇచ్చిన మాటను నిలబెట్టుకోవడం లేదని నిరసిస్తూ చలో హైదరాబాద్‌కు పిలుపునిచ్చిన నేపథ్యంలో ఆదివారం ఆశ వర్కర్లను పోలీసులు ముందస్తు అరెస్టు చేశారు. ఈ సందర్భంగా ఆశ వర్కర్లు మాట్లాడుతూ ప్రభుత్వం తమకు ఇచ్చిన మాట నిలబెట్టుకోవాలన్నారు. ఇలా ముందస్తు అరెస్టు చేయడం సరికాదన్నారు. అరెస్టు అయిన వారిలో అశ వర్కర్లు జ్యోతి, వెంకటలక్ష్మి, సరస్వతి, ఉమ, శ్రీలత, పద్మ తదితరులు ఉన్నారు.

ముందస్తు అరెస్టులు అప్రజాస్వామికం

నెల్లికుదురులో పోలీసుల అదుపులో సంఘం మండల అధ్యక్షురాలు

నెల్లికుదురు, మార్చి 23 : సమస్యల పరిష్కారం కోసం వెళ్తున్న వంట కార్మికులను ప్రభుత్వం